విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 2 మార్చి 2025 పేజీలు : 4 వెల : 2.00


## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ కాంగ్రెస్ ముఖ్య నేతలు



వరంగల్ జిల్లా వాసుల చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు కలుసుకుని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మురళి నాయక్, దొమ్మాటి సాంబయ్య ఉన్నారు.

## గుండె నొప్పి అంటూ పోసాని డ్రామా

# పోలీసుల సంచలన ప్రకటన




వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా అరెస్టయ్యి జైలులో ఉన్న నటుడు పోసాని అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే శనివారం ఛాతి నొప్పితో బాధపడుతున్న పోసానిని రాజంపేటలో వైద్య పరీక్షల అనంతరం కడప రిమ్స్ కు తరలించారు పోలీసులు.అయితే.. పోసానికి ఎలాంటి ఛాతి నొప్పి లేదని.. ఉదయం నుంచి పోసాని డ్రామా ఆడారని స్పష్టం చేశారు రైల్వే కోడూరు సీఐ వెంకటేశ్వర్లు.పోసానికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని.. ఆయన డ్రామా ఆడుతున్నారని అన్నారు సీఐ వెంకటేశ్వర్లు. పోసాని ఛాతిలో నొప్పి అనగానే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని.. అక్కడ పరీక్షలు చేయించిన తర్వాత మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ కు తరలించామని అన్నారు. వైద్యులు పోసానికి ఈసీజీతో పాటు రక్త పరీక్షలు కూడా నిర్వహించారని.. ఎలాంటి అనారోగ్యం లేదని నిర్ధారించినట్లు తెలిపారు సీఐ. రిమ్స్ లో వైద్య పరీక్షల అనంతరం రాజంపేట సబ్ జైలుకు తరలిస్తామని అన్నారు సీఐ. బుధవారం పోసానిని అరెస్ట్ చేసిన పోలీసులు గురువారం రైల్వేకోడూరు కోర్టులో హాజరుపరిచగా పోసానికి 14 రోజుల రిమాండ్ విధించింది కోర్టు. అనంతరం పోసానిని రాజంపేట సబ్ జైలుకు తరలించారు పోలీసులు. మార్చి 12 వరకు రాజంపేట సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉండనున్నారు పోసాని కృష్ణ మురళి.

## ఆ స్కూల్ అధిక ఫీజుల వసూళ్లపై రోడ్డెక్కిన తల్లిదండ్రులు

# హయత్ నగర్ హైవేపై భారీ ట్రాఫిక్ జామ్




హైదరాబాద్ లో జీ హైస్కూల్ ఆగడాలకు నిరసనగా తల్లిదండ్రులు రోడ్డెక్కారు. ఫీజులు అధికంగా పెంచీ విద్యార్థులను టార్చర్ చేస్తోందని, ఫీజులు చెల్లించకపోతే క్లాస్ లోకి ఎంట్రీ లేదని బెదిరిస్తున్నారని నిరసనకు దిగారు.హయత్ నగర్ లో జీ హై స్కూల్ యాజమాన్యం తీరుపై భారీ ఎత్తున ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ చేపట్టారు తల్లిదండ్రులు.స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని భారీ ఎత్తున ప్లకార్డులతో విజయవాడ హైవేపై ర్యాలీ చేపట్టారు. అధిక ఫీజులు వసూలుపై భారీ నిరసన ర్యాలీ చేపట్టడంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.స్కూల్ యాజమాన్యం ఒకేసారిగా 30% నుంచి 50% వరకు ఫీజులు పెంచారని నిరసనకు దిగారు విద్యార్థుల తల్లిదండ్రులు. ఫీజులు చెల్లించాల్సిందేనని, లేదంటే క్లాస్ రూమ్ లోకి వెళ్లనిచ్చేంది లేదని ముక్కు పిండి వసూలు చేస్తున్నారి ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## డిసెంబర్ కల్లా వరంగల్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్లైట్

# సర్వీసులు మొదలు పెట్టేలా చర్యలు




వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిజాం కాలంలో విస్తృతంగా సేవలు అందించిన మామనూరు ఎయిర్‌పోర్ట్ కాలక్రమంలో తన కలను కోల్పోయింది.అయితే గత 5 ఏళ్లుగా వరంగల్ ఎయిర్‌పోర్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఎట్టకేలకు శుక్రవారం రోజు మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అనుమతులిస్తూ కేంద్ర ప్రభుత్వం ఫైల్‌పై సంతకం చేసింది. అయితే ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కావాల్సిన మరో 253 ఎకరాలను భూసేకరణ త్వరగా పూర్తిచేయాలని కేంద్రం చెప్పింది. భూసేకరణ పూర్తి చేస్తే ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలిపింది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం రాకూడదని నిబంధన ఉన్న జిఎంఆర్ సంస్థతో మాట్లాడి ఒప్పించింది కేంద్రం. గత నవంబర్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో మామనూరు ఎయిర్‌పోర్ట్‌కు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మమనూరు ఎయిర్‌పోర్ట్‌కి 949 ఎకరాల భూమి అవసరం కాగా.అయితే 1981 వరకు అంటే దాదాపు 50 సంవత్సరాల పాటు మామునూరు ఎయిర్‌పోర్ట్ నుంచి విమాన రాకపోకలు సాగాయి. అప్పట్లో వరంగల్ పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందడంతో దాని అవసరాలకు అనుగుణంగా మామనూరు ఎయిర్‌పోర్ట్‌ను వినియోగించారు. మామనూరు ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన మళ్లీ 2020లో తెరపైకొచ్చింది. అప్పటి ప్రభుత్వం కేంద్రమంత్రిని కలిసి ఎయిర్‌పోర్ట్‌ను మంజూరు చేయాలని కోరారు. దానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉందని ప్రతిపాదన చేశారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆరు ప్రాంతాల్లో ఎయిర్‌పోర్ట్‌లకు అనుమతి కోరుతూ ప్రతిపాదనలు పంపింది. అందులో వరంగల్, ఆదిలాబాద్, జక్రాన్‌పల్లిలో ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి టెక్నికల్‌గా సాధ్యమవుతుందని కేంద్రం నివేదిక ఇచ్చింది. 2023 జూలై 31న రాష్ట్ర మంత్రివర్గం మామునూరు కొత్త ఎయిర్‌పోర్ట్‌కు ఆమోదముద్ర వేసింది. కాగా, ఈ సంవత్సరం డిసెంబర్ కల్లా వరంగల్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్లైట్ సర్వీసులు మొదలు పెట్టేలా చర్యలు చేపడుతోంది రాష్ట్ర ప్రభుత్వం.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## అక్షర చిట్ ఫండ్ మోసం

### చిట్టీదారుల డబ్బులు ఇవ్వలేక ఏజెంట్ ఆత్మహత్య




చిట్ ఫండ్ కంపెనీలో ఏజెంట్ గా చేస్తూ.. అంతో ఇంతో కమిషన్ వస్తే నాలుగు రాళ్లు వెనకేసుకోవచ్చునని.. చుట్టాలతో, తెలిసిన వాళ్లతో చిట్టీలు వేయించి.. చివరికి వారికి డబ్బులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్నాడు ఓ ఏజెంట్.ఉన్నట్లుండి కంపెనీ బోర్డు తిప్పేయడంతో.. చిట్టీలు కట్టిన వారికి సమాధానం చెప్పలేక, డబ్బులు తిరిగి ఇవ్వలేక.. అప్పుల ఊబిలో కూరుకుపోయి చావే శరణ్యం అనుకుని సూసైడ్ చేసుకోవడం కరీంనగర్ జిల్లాలో విషాదం మిగిల్చింది.వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా మల్కాపూర్ గ్రామానికి చెందిన చింతల రాజయ్య(46) అనే వ్యక్తి అక్షర చిట్ ఫండ్స్ కరీంనగర్ రాంపూర్ బ్రాంచ్ ఏజెంట్ గా పనిచేశాడు. కొంతమందితో చిట్టీలు వేయించడంతో పాటు.. సొంతంగా కొన్ని చిట్టీలు నడిపేవాడు. అదే విధంగా వివిధ స్కీమ్ లు, డిపాజిట్లు చేయించేవాడు.అయితే అక్షర చిట్ ఫండ్ కొన్నాళ్లుగా కార్యకలాపాలు నిలిపివేసింది. డబ్బులు చెల్లించకుండా బోర్డు తిప్పేయడంతో చిట్టీలు వేసిన వారికి డబ్బులు చెల్లించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అతని బంధువులు చెబుతున్నారు. ఆర్థికంగా దెబ్బ తినటంతో తన ద్వారా చిట్టీలు వేసిన కస్టమర్ల నుండి ఒత్తిడి ఎక్కువై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేసుకుని విచారణ చేపట్టారు.

# ఎంఐఎం పార్టీ ఆవిర్భావ దినోత్సవం




**జహీరాబాద్, మార్చి 1 (మన వార్తా):** ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అత్తర్ అహ్మద్ జహీరాబాద్ రోడ్లు భవనాలు విశ్రాంతి భవన్ ముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహియుద్దీన్ ఘౌరి, నాయకులు అజ్మత్ పాషా, షేక్ రఫీ, ఆమెర్ బిన్ అబ్దుల్లా, షేక్ ఇలియాజ్, మోహ్సిన్, షేక్ సద్దం, అబ్దుల్ రహీమ్, షఫి, ముజీబ్, సయ్యద్ రాషెద్, సయ్యద్ హసేన్, అయ్యూబ్, మోహమ్మద్ షఫీ, మొహమ్మద్ షరీఫ్, ఖాసిం అలి, అలీమ్, అబ్దుల్ నబి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు నివాళులు



**జహీరాబాద్, మార్చి 1 (మన వార్తా):** మాదిగ అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా 2009 ఫిబ్రవరి 28 న గాంధీభవన్ ఘటనలో మృతి చెందిన పొన్నాల సురేందర్ మాదిగ, మహేష్ మాదిగ, దేవేందర్ మాదిగ, ప్రభాకర్ మాదిగ ల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ, ఉపాధ్యక్షులు జైరాజ్, మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె నవీన్ కుమార్, జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు టింకు, మండల ప్రధాన కార్యదర్శి సుకుమార్, నాయకులు చంద్రయ్య, నర్సి%శీ%ములు, ప్రభాకర్, నిర్మల్, అజయ్, కిట్టు, అనిల్, సుందర్, జీవన్, ప్రశాంత్, లాజర్, కర్నె శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**ఇల్లంతకుంట మార్చి 01 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు ):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ వారి ఆదేశాల అనుసారం అసువులు బాసిన మాదిగ అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని వర్గీకరణ సాధన దిశగా శ్రీ మందకృష్ణ మాదిగ వారు అహర్నిశలు కష్టపడుతూ రాష్ట్ర ప్రభుత్వం 9% ఇచ్చిన మాకు రావలసిన వాటా ఇంకా రెండు శాతం వచ్చేంతవరకు పోరాటం ఆగదని అదేవిధంగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మాదిగ మాదిగ ఉపకులాలజనాభా నిష్పత్తి ప్రకారం ఇంకా రావాల్సిన రెండు శాతం కచ్చితంగా ప్రభుత్వం ప్రకటిస్తుందని ఆశిస్తూ 30 ఏళ్ల పోరాటంలో అమరులైన మాదిగ బిడ్డలకు ఆదివారం రోజున మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ గారి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు. గుండ్రెటి రాజు. జిల్లా కో కన్వీనర్ రాకేష్ మండల కమిటీ సభ్యులు మరియు సీనియర్ నాయకులు పసుల వెంకన్న, దేవదాస్ మంకలి బాబు, మచ్చ రాజేశం, శంకర్, సీనియర్ నాయకులు. అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు విమానాశ్రయం దశాబ్దాల కల సాకారం



**-ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ తిరుణహరి శేషు..**

**హనుమకొండ జిల్లా మార్చి 01(మనవార్త ప్రతినిధి):** వరంగల్ మామునూరు విమానాశ్రయాన్ని పునరుద్ధరించాలనే దశాబ్దాల కల సాకారం చేసినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా వేదిక తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు మాట్లాడుతూ విమానాశ్రయ పునరుద్ధరణకు కావలసిన 253 ఎకరాల భూసేకరణకి 205 కోట్ల రూపాయలను విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి విమానాశ్రయ అభివృద్ధికి అనుమతులు ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపరు. ఈ విమానాశ్రయ పునరుద్ధరణ వలన ఉత్తర తెలంగాణలో వరంగల్ ఒక కేంద్రంగా మారటమే కాకుండా ఈ ప్రాంతంలో టూరిజం ప్రాజెక్టులు ఐటి పరిశ్రమలు వ్యాపార సంస్థల ఏర్పాటుకి అవకాశం ఏర్పడుతుంది అలాగే టెక్స్ టైల్స్ పార్క్ అభివృద్ధికి దోహదపడుతుందనే అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేశారు. విమానాశ్రయ పునరుద్ధరణ కి చొరవ చూపిన స్థానిక ప్రజా ప్రతినిధులు మంత్రి కొండా సురేఖ, ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు కి విమానాశ్రయ పునరుద్ధరణ కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ పుల్లూరి సుధాకర్ డాక్టర్ శేషు ఇతర ఉద్యమకారులకు కూడా ప్రజా వేదిక తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## పట్లల్ల కార్తీక్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మరబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 01 (మనవార్త ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ముద్దుబిడ్డ సబిత ఇంద్రారెడ్డి కుమారుడు యువ సారథి, పట్లోల్ల కార్తిక్ రెడ్డి అన్న జన్మదిన వేడుకల్లో పాల్గొని.. శేరిలింగంపల్లి (డివిజన్ 106) బీఆర్ఎస్ కుటుంబ సభ్యులతో అభినందనలు తెలిపాను. ఈ సందర్భంగా డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు శ్రేణులు అందరు పాల్గొన్నారు ... ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భావిస్తు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని, మరియు దేవుణ్ణి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము... జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు కే ఎన్ రాములు, డాక్టర్ రవికుమార్, గడ్డం శ్రీనివాస్, వెంకట చారి, సురేష్, శ్రీకాంత్ యాదవ్, బియ్య మలేష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, శ్రీనాత్, విశ్వ చారి, శివాజీ, పవన్, ఎం సాయి యాదవ్, చిరంజీవి రెడ్డి. మీ మారబోయిన రవి యాదవ్ (గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ ఫార్మర్ వైస్ ప్రెసిడెంట్ మరియు బీఆర్ఎస్ పార్టీ స్టేట్ లీడర్).

# కౌటిల్య స్కూల్ లో ఘనంగా విజ్ఞానోత్సవం



**హన్మకొండ మర్చి 01(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ పట్టణంలోని 58వ డివిజన్ లో గల కౌటిల్య ద స్కూల్ లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 200మంది పైగా పిల్లలు సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ శాలిని మాట్లాడుతూ. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని సూచించారు. సమాజంలో వస్తున్న ఆధునిక, సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని, మూఢ నమ్మకాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ అశోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ అంజని, వైస్ ప్రిన్సిపాల్ అనిత, సైన్స్ అధ్యాపకులు అనూష, రాధిక, సింధు, అక్బర్ పాషా, అలీఖాన్, హుస్సేన్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటతో నష్టపోయిన నివేదిక కలెక్టర్ కు



**ములుగు మార్చి 1 మనవార్త**

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశానుసారము మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబంధించి సింజంట హైటెక్, బయర్ కంపెనీలకు సంబంధించిన నష్టపోయినటువంటి రైతుల క్షేత్రస్థాయి పరిశీలన మూడు మండలాల్లో వాజేడు, కన్నాయిగూడెం, వెంకటాపురం మండలాల్లో ఏడు టీమ్స్ ఏర్పాటు చేసి రైతు వారి వివరాలు సేకరించడం జరుగుతున్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతానికి 414 మంది రైతులకు సంబంధించి 838 ఎకరాలు వరకు మొక్కజొన్న విత్తన ఉత్పత్తి సంబంధించి నష్టపోయినట్టుగా గుర్తించడం జరిగిందని, ఇంకనూ క్షేత్ర పరిశీలన సోమవారం వరకు కూడా కొనసాగుతుంది తదుపరి ఎవరైనా మిగిలిపోయినట్టయితే రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి వారి వివరాలు అందించినచో బుధవారం వరకు అనగా మార్చి ఐదో తారీకు వరకు పూర్తిస్థాయిలో క్షేత్ర పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

# మాదిగ అమరవీరుల దినోత్సవం



**వాజేడు మార్చి 1 మనవార్త**

వాజేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆవరణంలో చెన్నం స్వామి మాదిగ ఎంఆర్పీఎస్ వాజేడు మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో శనివారం రోజున మాదిగ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వావిలాల స్వామి మాదిగ ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు హాజరై మాట్లాడుతూ అమరులైన అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వమని ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని పై మరో పోరాటానికి అమరుల సాక్షిగా సిద్ధపడాల్సిందిగా కోరారు. మీ ఆశయ సాధనలో సాధించి తీరుతామని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నం ఎల్లయ్య మాదిగ సినియర్ నాయకులు, బలుసుపాటి రాజు మాదిగ, సినియర్ నాయకులు, అరిక్కిళ్ల వేణు మాదిగ మండల సినియర్ నాయకులు, కర్నె ఓంకార్ మాదిగ ఎంఆర్పీఎస్ మండల సినియర్ నాయకులు, చెన్నం ఆదినారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దివ్యాంగుడికి యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలి




**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు మార్చి 1 మనవార్త**

ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం రాష్ట్ర సెర్ప్ సి.ఈ.ఓ. డి. దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిజేబిలిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తొ కలసి పాల్గొన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు జారీ ప్రక్రియ, తీసుకోవాల్సిన చర్యలు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రణాళికలు, తదితర అంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయ పరిధిలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, సీసీ లకు ఎంపీడీఓలకు, ఏడిఎం, సంబంధిత అధికారులకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదుపై అవగాహన, శిక్షణ అందించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి సంయుక్తంగా పనిచేస్తూ ఈ శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగు తుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటిపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. సదరం సర్టిఫికెట్ నుంచి యు.డి.ఐ.డి. కార్డ్ జనరేట్ చేసిన తర్వాత యు డి ఐ డి కార్డు చేరని దివ్యాంగులు ఎవరైనా ఉంటే సదరు వివరాలు సేకరించి రిపోర్ట్ చేయాలని అన్నారు. యు డి ఐ డి కార్డ్ పై వైద్యులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ డిజెబిలిటి నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు, త్రాగు నీరు వంటి వసతులు కల్పించాలని అన్నారు. ఆసుపత్రులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నూతనంగా అవసరమైన ప్రతిపాదనలు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో చేయుత పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చి ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి. జనరేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయండి




**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,**

**హానుమకొండ జిల్లా మర్చి 01(మనవార్త ప్రతినిధి):**న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు ఏ.ఎస్పీ ,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు,సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు,మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు,పోక్సో కేసులు, మిస్సింగ్,గంజాయి,రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు,కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు.ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ లో వున్న చైన్ స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్థులను పట్టుకోవాలని బెయిల్ పై బయటకి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టు హాజర్ పర్చాల్ని,నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యం వద్దని, నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టాలని, అధికారులు భూతగాదాల్లో తలదూర్చవద్దని,రేపటి నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలిసింగ్ లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని త్వరలో పదవ తరగతి,ఇంటర్ పరీక్షలు నిర్వహించబడుతాయని కావున విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్ళేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని,ఇదే సమయం మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సీపీ అధికారులను అదేశించారు.ఈ సమావేశంలో డిసిపిలు,షేక్ సలీమా,రవీందర్, రాజమహేంద్ర నాయక్, ఏ.ఎస్పీ చేతన్,మనన్ భట్ తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు పాల్గోన్నారు.

# అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్న వ్యక్తి మీద కేసు నమోదు

**ఇల్లంతకుంట మార్చి 01 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు ):**
ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన గడ్డమీది వెంకటేశం అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తున్నాడని సమాచారంతో వెంకటేశం ఇంటిలో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పోలీస్ సిబ్బందితో తనిఖీ చేయగా అతని వద్ద విలువైన ప్రామిసరీ నోట్స్,బాండ్ పేపర్స్ లభించాయని తెలిపారు.ఆ పత్రాలను సీజ్ చేసి అతని మీద కేసు చేశామని ఎస్సై తెలిపారు.ఇలా ఎవరైనా అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చినట్లయితే పోలీస్ స్టేషన్ లో తెలియజేయలని ఎస్సై అన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం....

**లి తండ్రి, కొడుకులు అక్కడికక్కడే మృతి.**
**ఎల్కతుర్తి మార్చి ( మన వార్త ప్రతినిధి)**
ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామం లో ఎన్ హెచ్ హైవే మీద ఘోర రోడ్డు ప్రమాదం తండ్రీ,కొడుకులు అక్కడికక్కడే మృతి.సైకిల్ ను క్రేన్ లారీ ఢీకొనడంతో ఘటన మృతులు తంగెడ రాజేశ్వరరావు (60, వికాస్ (20) వికలాంగుడు కొడుకు పింఛన్ కోసం కోతులనడుమ నుండి ఎల్కతుర్తి కి వస్తుండగా ప్రమాదం జరిగింది.




## అఖండ జ్యోతి రథయాత్రకు స్వాగతం పలికిన వడాయిగూడెం ప్రజలు




**మంగళహారతులతో మహిళలు ఘన స్వాగతం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 01 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ తిరుపతి దేవస్థానం శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి యాదగిరిగుట్ట వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా.... శనివారం రోజు 31వ అఖండ జ్యోతి రథయాత్రకు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , టి యు డబ్ల్యూ జె రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ ముఖ ద్వారం వద్ద గ్రామ మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అఖండ రథయాత్రకు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని హైదరాబాద్ బర్కత్ పురా నుండి అఖండ జ్యోతి రదయాత్ర రావడం జరుగుతుంది. ఈ యాత్రకు మా గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , గ్రామ మాజీ సర్పంచ్ రాసాల అమృత నరసింహ యాదవ్ , కల్లెం కృష్ణ గౌడ్ , జక్కుల చంద్రయ్య , బబ్బూరి సురేష్ గౌడ్ , సుక్కల సత్యనారాయణ , కోట చంద్రశేఖర్ , ముద్దసాని ఉపేందర్ గౌడ్ , సుక్కల దుర్గేష్ , గుండు రవి , నోముల నరసింహ మరియు గ్రామ మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువుకు పుస్తే మట్టెలు అందజేసిన గోలి సంతోష్



**గజ్వేల్ మార్చు 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొల్గురు గ్రామనికి చెందిన నిరుపేద కుటుంబం పురం ఆంజనేయులు తండ్రి పోచయ్య కూతురు అలేఖ్య వివాహానికి శనివారం గజ్వేల్ లో పుస్తె మట్టెలు అందజేసిన లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్,కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ కుమార్ దంపతులు ఈ కార్యక్రమంలో కొల్గూర్ మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి, గజ్వేల్ మండల బీసీ సేల్ అధ్యక్షులు పురం ఆంజనేయులు, పురం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ విడుదల చేయాలి...




**గంభీరావుపేట మార్చి 1 మన వార్త ప్రతినిధి**
మద్యనికి మంత్రి ఉన్నాడు విద్యాశాఖకు మంత్రి లేకపాయే ఎస్ ఎఫ్ ఐ,జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ గంభీరావుపేట మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల రూపాయలు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై చిన్నచూపు చూస్తుంది పూర్తిగా గుడి గోపురాలపై మద్యంపై ఉన్న శ్రద్ధ విద్యా వ్యవస్థ పై శ్రద్ధ చూపడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఈరోజు పూర్తిగా మేనిఫెస్టోలో హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంది రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు చెప్పుకోవడానికి.... విద్యాశాఖ మంత్రి లేక పోయే వెంటనే తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కేటాయించాలి మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలిడిగ్రీ కళాశాల యజమానులు కళాశాలలు బందు చేసి ధర్నా నిర్వహిస్తే కొంత విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇప్పటివరకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక దానిని ఏదో ఒక కుంటి సాకుతో దాటి వేసే పరిస్థితి ఉంది కానీ ఇంతవరకు అమలు చేయకపోవడంలో కనీసం అంశంపై చర్చ కూడా పెట్టకపోవడం పరిస్థితి ఉందిఅమలు చేయకుంటే రామన్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో అరుణ్, ఈశ్వర్, మనిస్వాత్ , అజయ్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు

## యూనిక్ బైక్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డుల పంపిణీ



**గంభీరావుపేట మార్చి 1 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల యూనిక్. బైక్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో మెకానికులకు గుర్తింపు కార్డుల పంపిణీ చేసిన బైక్ మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు వాజిద్ ఖాన్, మరియు ధరల పట్టికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సత్యం, పాటు మెకానికులు సతీష్ ,వెంకటేష్, మహేందర్, లక్కీ, బాబు, వేణు, సతీష్, మహేష్, కిరణ్, లతోపాటు పలువురు మెకానికల్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణోత్సవం...



**-స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసినందుకు అందరికి ధన్యవాదాలు...**
**-ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 01/ మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ సన్నగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు స్వామివారి నిత్యా కైంకర్యములలో భాగంగా సుప్రభాత సేవతో మొదలై రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు తెలిపారు.నేటి ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి మంగళహారతులు సమర్పించగా భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## రంజాన్ మాసంలో సందర్భంగా శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకోవాలి సూచించారు



**గజ్వేల్ మార్చు 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని పిఎన్ఆర్ గార్డెన్ లో గజ్వేల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి సైదా గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ఆధ్వర్యంలో పిస్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, గజ్వేల్ ఎలక్ట్రిసిటీ ఏఈ మారుతి హాజరయ్యారు ఈ సందర్భంగా గజ్వేల్ సిఐ సైదా ట్రాఫిక్ సిఐ మురళి– మాట్లాడుతూ రేపటినుండి రంజాన్ మాసం మొదలవుతుంది కాబట్టి పీస్ కమిటీ సమావేశంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది దానిలో భాగంగా ముస్లిం సోదరులు హిందువు సోదరులు పాల్గొనడం జరిగిందని అదేవిధంగా రంజాన్ మాసంలో ఎక్కువమంది ఉపవాసం ఉండడం జరుగుతుంది అలాగే ఇంద్ర పార్క్ చౌరస్తా సంగాపూర్ రోడ్డు వద్ద ఫుడ్స్ అమ్మడం జరుగుతుంది కాబట్టి ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బంది పడకుండా జాగ్రత్త వహించాలి అలాగే రాత్రివేళ పిల్లలు వెహికల్ రాష్ డ్రైవింగ్ చేయడం జరుగుతుంది కాబట్టి తల్లిదండ్రులు దృష్టిలో పెట్టుకొని వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు మున్సిపాలిటీ మరియు ఎలక్ట్రిసిటీ గురించి ఇలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని వారు సూచించారు దానిలో భాగంగానే వారికి కూడా చెప్పడం జరిగినది ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోడ్లపైనే హరీస్ పెట్టకుండా చూసుకోవాలని సూచనలు చేశారు అలాగే మున్సిపాలిటీ వారికి సహకరించి తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి పెట్టగలరని మున్సిపల్ కమిషనర్ తేలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ముస్లిం సోదరులు హిందూ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తా



**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,మార్చి1, మనవార్త.**మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టుల కోసం త్వరలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తానని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. శనివారం నేరేడ్మెట్ లోని రాచకొండ సీపీ కార్యాలయంలో ఆయనను తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే– ఐజేయు) కార్యదర్శి దొంతుల వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును కలిసి రాష్ట్ర, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా టి యు డబ్ల్యూ జే డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిపికి జిల్లా యూనియన్ కార్యదర్శి వెంకట్రాంరెడ్డి జర్నలిస్టుల సమస్యలను ఆయనకు వివరించారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఒత్తిడిని ఎదుర్కొంటూ అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు త్వరలోనే జిల్లాలోని జర్నలిస్టులందరికీ మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యుడు భాస్కర్ రెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ కార్యదర్శి శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, సీనియర్ జర్నలిస్టులు చంద్రమౌళి, మాధవరాయుడు, రుద్రగోని నర్సింగ్ గౌడ్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలాభిషేకం చేసిన కర్ర హరీష్ రెడ్డి



**హనుమకొండ జిల్లా కాజీపేట్ మండలం మార్చి 01 (మనవార్త ప్రతినిధి):** శనివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ నాయకుడు కర్ర హరీష్ రెడ్డి పాలాభిషేకం చేసారు వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన తరుణంలో వరంగల్ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కడిపికొండ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. తదనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా సొసైటీ మాజీ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మెట వెంకటరమణ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి,జక్కుల సదానందం మరియు కడిపికొండ గ్రామ పార్టీ అధ్యక్షులు కట్కూరి రమేష్, తరాలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి బషీర్, కుమ్మరిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు మాతంగి రవి, తరాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, కుమ్మరిగూడెం గ్రామ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, కొత్తకొండ డైరెక్టర్ దామెరుప్పుల కోటి, రాంపేట గ్రామ గౌరవ అధ్యక్షులు ఎడ్ల రాజమల్లారెడ్డి,శ్రీనివాసరెడ్డి, నక్కల యాదగిరి,అరుకాల కొమల,వెంకటస్వామి,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్ వర్ధన్నపేట నియోజకవర్గం యూత్ వైస్ ప్రెసిడెంట్ బస్కే ప్రణయ్, కాజీపేట మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ భోగి కృష్ణ, 45వ డివిజన్ యూత్ అధ్యక్షులు దామెరుప్పుల హరి చందర్, యూత్ నాయకులు కంకణాల సాయిప్రేమ్ రెడ్డి, ప్రదీప్, రవి, దీపక్, రజినీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకి ఏబిసిడి వర్గీకరణ అంకితం



**హసన్ పర్తి మర్చి 01(మనవార్త ప్రతినిధి):** శనివారం హనుమకొండ జిల్లా హసనపర్తి మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాజారపు బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ పురస్కార్ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో స్థాపించబడినటువంటి ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలుకై వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినం మార్చి 1న ప్రతి సంవత్సరం నియమించడం జరుగుతుంది అందులో భాగంగానే ఈరోజు అంబేద్కర్ చౌరస్తా వద్ద మాదిగ అమరవీరుల సంస్కరణ సభను నిర్వహించడం జరిగింది వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ ఆరేపల్లి పవన్ మాదిగ, మేకల రమేష్ మాదిగ దుర్గాప్రసాద్ మాదిగ సాంబ రావు సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## మన శేరిలింగంపల్లి మన బాధ్యత అంటున్న డాక్టర్ మాధవ రెడ్డి



**శేరిలింగంపల్లి, మార్చ్ 01 ( మనవార్త ప్రతినిధి)** శేరిలింగంపల్లి మన బాధ్యత అనే ,7వ రోజు కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గ ఇంచార్జి డాక్టర్ మాధవరెడ్డి ఆదేశాల మేరకు చందానగర్ డివిజన్ హుడా కాలనీ నందు ఎం ఎం టి ఎస్ సర్వీస్ రోడ్డును సందర్శించడం జరుగింది అధ్వాన్నంగా ఉన్న చెత్త,చెదారం మరియు జంతు కళేబరాలతో ఏంతో దుర్వాసనతో ప్రజల రాకపోకలకు చాలా దయనీయమైన పరిస్థితి నెలకొంది మరియు ఈ సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మరియు చనిపోయిన జంతు వ్యర్థాలతో వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు, అదే విధంగా కాలనీ వాసులకు అవసరమైన పార్క్ ఎంతో కాలంగా మురికి కూపంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు, సరియైన నిర్వహణ లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు, ఈ సమస్యను పరిష్కరించడానికి జనసేన పార్టీ తరపున పోరాటం చేస్తామని సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. అదేవిధంగా ఎం ఎం టి ఎస్ స్టేషన్ నందు ఇబ్బడిముబ్బడిగా కేటాయించిన పార్కింగ్ వలన ప్రయాణికులు మరియు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇది ప్రతిరోజు ఒక నిత్య కృత్యంగా మారుడం వలన నిత్యం ప్రయాణాలు సాగించే వారికి ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయని స్థానిక స్టేషన్ అధికారులకు తెలియచేసి పార్కింగ్ నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్, ప్రదాన కార్యదర్శి ఉలిసి శ్రీనివాసరావు, హఫీజ్పేట డివిజన్ ప్రదాన కార్యదర్శి నిరంజన్, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు సుధాకర్, ఐటి వింగ్ సరోజ్ప్రదీప్, రాహుల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన జిల్లా నేతలు



**-వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సందర్భంగా సీఎం కి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్, కె ఆర్ నాగరాజు, కడియం కావ్య,శ్రీహరి...**

**హనుమకొండ జిల్లా మర్చి 01(మనవార్త ప్రతినిధి):** వరంగల్ ప్రజల కోరిక మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన శాసన సభ్యులు జిల్లా నాయకులు . హైదరాబాద్ లో ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి జిల్లా ప్రజల పక్షాన,ప్రజా ప్రతినిధుల పక్షాన ధన్యవాదాలు తెలిపరు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు కడియం కావ్యా,శ్రీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి,కే ఆర్ నాగరాజు, మురళి నాయక్ మరియు దొమ్మటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## జరిగే బీసీ సాధికారత సంఘం సమన్వయ కమిటీ సమావేశం విజయవంతం చేయండి



**వేములవాడ మార్చి 01(మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** మార్చి 2వ తేదీ (ఆదివారం) జరిగే బిసి సాధికారత సంఘం సమన్వయ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికార సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం డిజిటల్ ప్రకటనను విడుదల చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి సాధికారత సంఘం సమన్వయ కమిటీ సమావేశం వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాల కు చెందిన కార్యాలయంలో ఆదివారం ఉదయం 10.30 కు సమావేశం నిర్వహించబడనని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షుడు కొండా దేవయ్య హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో పలు ఎజెండా అంశాలపై చర్చలు జరుగుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా లోని జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి జన్మదిన వేడుకలు..



**జమ్మికుంట:01( మన వార్త ప్రతినిధి):** ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) 50 వ పుట్టినరోజు సందర్భంగా ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గుణసాగర్ ఆద్వర్యంలో పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నపూర్ణ సేవాసమితి నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ గుణసాగర్,సీనియర్ జర్నలిస్ట్ నసీరుద్దీన్ లు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బసంత్ నగర్ కు చెందిన పరికిపండ్ల నరహరి ఐఏఎస్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూనే ఆలయ ఫౌండేషన్ సంస్థను స్థాపించి పేద ప్రజల కోసం అనేక సామాజిక కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు చదువు కోసం ఆర్థిక సాయం అందించడంతోపాటు పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొంది పేద ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఆ భగవంతుడు కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, కొంగల కుమార్ యాదవ్, అబ్బరవేన రాజు, ఇంగిలే రామారావ్, భాస్కర్ రెడ్డి, నసిరోద్దీన్, రఘుపతి ,అశోక్, గణేష్, దొడ్డె కుమార్, అందె కుమార్ పాల్గొన్నారు.

## సాయి మణికంఠ మాడ్రన్ హైస్కూల్ మేనేజింగ్ డైరెక్టర్

### రమాదేవి - కరస్పాండెంట్ సురేష్ కుమార్ పై అభిమానం చాటుకున్న ఓదెల నరేష్



**వేములవాడ మార్చి 01 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన ధర్మారం కు చెందిన సాయి మణికంఠ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి- కరస్పాండెంట్ సురేష్ కుమార్ పై గొప్ప మనసుతో ప్రేమాభిమానంతో వికలాంగుడు ఓదెల నరేష్ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో దర్శనం చేయించి పూజలు చేయించి తదనంతరం నాగిరెడ్డి మండపంలో వేద పండితులచే ఆశీర్వచనం చేయించిన వికలాంగుడు ఓదెల నరేష్.తదనంతరం ప్రోటోకాల్ కార్యాలయంలో రమాదేవి మేడం సురేష్ సార్ ను ఒక అమ్మానాన్న భావించిన వికలాంగుడు నరేష్ స్వామివారి వస్త్రంతో పాటు అభిషేక లడ్డు ప్రసాదం అందించి తన గొప్ప మనసును చాటుకున్నాడు. వికలాంగుడు నరేష్ వివరాల్లోకెళ్తే కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ తాను 2011లో ఆర్ఎస్ఎస్ క్యాంపు ధర్మారం సాయి మణికంఠ స్కూల్లో నిర్వహించారు. అప్పటినుండి ఇప్పటివరకు మేడం మీద సార్ మీద ప్రేమాభిమానంతో తన అభిమానాన్ని చాటుకున్నాడు. వికలాంగుడు నరేష్ నరేష్ నీకు ఆరోగ్య విషయంలో గాని ఏ విషయంలో ఇబ్బంది ఉంటే నన్ను సంప్రదించు అని శనివారం రోజున రాజన్న ఆలయంలో చెప్పారు. సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నెంబర్ వన్ స్థాయిలో ఈ సాయి మణికంఠ పాఠశాల ఉండాలని ఈ పాఠశాలలో చదువుకున్న పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఈ పాఠశాల మరింత మంచి స్థాయికి ఎదగాలని మనస్పూర్తిగా కోరుకున్నాడు. ఓదెల నరేష్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో రమాదేవి మేడం సురేష్ వారి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాడు ఓదెల నరేష్.

## మా ఆస్తులను అమ్ముకొని గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీని బ్రతికించాం



**-కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల రెక్కల కష్టంతోనే మీకు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది...**

**-మీకు అధ్యక్ష పదవి ఎందుకని హైకమాండ్ మమ్మల్ని సంప్రదించింది...**

**గజ్వేల్ ప్రతినిధి, మార్చి 01, (మన వార్త ప్రతినిధి జీ మురళి)** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీని గజ్వేల్ నియోజకవర్గంలో బ్రతికించుకోవడానికి తీవ్రంగా కృషి చేశామని, ఆస్తులను అమ్ముకొని ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినా బాధపడలేదని టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి పేర్కొన్నారు. శనివారం ఆయన గజ్వేల్ లో నియోజకవర్గస్థాయి నేతలతో, మండలాల అధ్యక్షులతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని యాదగిరి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కార్యకర్తలకు ఎవరికి అందుబాటులో ఉండకుండా, ఫోన్ చేసినా స్పందించకుండా కార్యకర్తలను నిరుత్సాహపరిచారని విమర్శించారు. ఈ విధంగా వ్యవహరిస్తున్న నర్సారెడ్డిని డీసీసీ అధ్యక్షులుగా కొనసాగించమని హైకమండ్ మమ్మల్ని సంప్రదిస్తే నర్సారెడ్డినే డీసీసీ అధ్యక్షులుగా కొనసాగించాలని హైకమండ్ వద్ద పట్టుబట్టి సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా కొనసాగేలా కృషి చేశామని స్పష్టం చేశారు. నర్సారెడ్డికి డీసీసీ అధ్యక్ష పదవి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెక్కల కష్టంతో వచ్చిందని మరిచిపోతే ఎలాగని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సూచనల మేరకే నర్సారెడ్డికి అధ్యక్ష పదవి దక్కిందని గుర్తు చేశారు. ఇంత చేస్తే నిజమైన కార్యకర్తలకు అన్యాయం చేస్తూ పార్టీ పదవులను అమ్ముకుంటారా అని నిలదీశారు. పార్టీ మారే స్వభావం మీదని, మీ గెలుపు కోసం నియోజకవర్గంలో తిరిగి ప్రజలను ఓట్లు అడిగితే పార్టీలు మారే అతనికి ఓట్లు ఎందుకు వేయాలని మాట్లాడితే వాళ్ళను శాంతింప చేసి ఓట్లు వేయించడానికి ఎంతో కృషి చేశామని పేర్కొన్నారు. నర్సారెడ్డి ఓటమికి కృషి చేసిన వాళ్లందర్నీ వెంట వేసుకొని తిరుగుతూ నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి పందికొక్కుల్లాగా సంపాదించుకున్న వారిని వెంటేసుకొని జల్సాలు చేస్తున్నారని నర్సారెడ్డిపై నిప్పులు చెరిగారు. నామినేటెడ్ పోస్టులను అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సారెడ్డి తీరుమారకపోతే కాంగ్రెస్ పార్టీకే తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీపీసీసీ కార్యదర్శి గోపాల్ రావు పంతులు, గజ్వేల్ మండల, పట్టణ, ములుగు, కాల్లకల్ మండలాల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, మోహన్ అన్న గారి రాజిరెడ్డి, శ్రీనివాస్ గుప్తా, మల్లారెడ్డిలు మాట్లాడుతూ నర్సారెడ్డి వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ గంగిశెట్టి రాజు, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, గజ్వేల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, సూరజ్, సమీర్, గజ్వేల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయిని తిరుపతి, మామిడి కృష్ణ, రాజశేఖర్ రెడ్డి, కప్ప భాస్కర్, అలీ, జగదేవపూర్ సీనియర్ నాయకులు ఉప్పల ప్రవీణ్ గుప్తా తాళ్ల ఆంజనేయ గౌడ్, ములుగు మండల్ శ్రీనివాస్ గుప్త సీనియర్ నాయకులు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మీదపడి వ్యక్తి మృతి..



**జమ్మికుంట, మార్చి 01( మన వార్త ప్రతినిధి):** ట్రాక్టర్ టైరు పగిలి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందినట్లు మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం విలాసాగర్ గ్రామానికి చెందిన ఐలవేణి ప్రశాంత్ (32) తన ట్రాక్టర్ పై సొంత పనుల నిమిత్తం విలాసాగర్ నుండి జమ్మికుంటకు వస్తుండగా మార్గమధ్యలో ధర్మారం గ్రామం సమీపంలో అకస్మాత్తుగా ట్రాక్టర్ టైరు పగిలి పక్కనే ఉన్న కెనాల్ లో ట్రాక్టర్ బోల్తాపడగా ఇంజన్ వెనుక భాగం ప్రశాంత్ పై పడగా తీవ్ర గాయాలు కాగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతి భార్య రమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.